ANDHRA JYOTHI

29 MAR 2020

# హోల్‌సేల్ ధరలకే నిత్యావసరాల పంపిణీ : మంత్రి మల్లాడి




చెక్ పోస్టులను పరిశీలిస్తున్న మంత్రి మల్లాడి

యానాం, మార్చి 28: యానాం నియోజకవర్గంలో ప్రజలక హోల్‌సేల్ ధరలకే నిత్యావసరాలు పంపిణీ చేస్తామని మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. కరోనా వైరస్ నివారణ చర్యల్లో భాగంగా ఇప్పటికే పుదుచ్చేరి ప్రభుత్వంతో చర్చించినట్టు చెప్పారు.యానాం ప్రజల స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో యానాం కో-ఆపరేటివ్ స్టోర్స్ ఆధ్వర్యంలో ఉన్న 22 రేషన్ షాపులు, ఐదు కోఆపరేటివ్ లిక్కర్ షాపుల్లో నిత్యావసరాలు హోల్‌సేల్ ధరలకే విక్రయిస్తారన్నారు. కోటి, యాభై లక్షల విలువచేసే బియ్యం, పప్పు, గుడ్లు, వంట నూనెలతో పాటు పలు కిరాణా సరుకులు అందుబాటులో ఉంచినట్టు చెప్పారు. రేషన్, లిక్కర్ షాపులలో పనిచేసే సిబ్బందికి ఫోన్‌చేస్తే ఇంటికి డోర్ డెలివరీ చేస్తారని తెలిపారు.

## లక్ష మాస్కులు, సబ్బుల పంపిణీ

యానాం: కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గంలో ప్రజలు కరోనా బారిన పడకుండా ముందస్తు చర్యల్లో భాగంగా లక్ష మాస్కులు, యాభైవేల సబ్బులను పంపిణీ చేస్తామని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు. శనివారం ఆయన పలువురికి మాస్కులు, డెటల్ సబ్బులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అత్యవసరమైతేనే ప్రజలు బయటకు రావాల న్నారు. అధిక ధరలకు వస్తువులు అమ్మితే వ్యాపారులపై చర్యలు తీసుకుంటామన్నారు. కరోనా పరిస్థితి తీవ్రంగా ఉండటంతో పుదుచ్చేరిలోని నాలుగు ఆసుపత్రులకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. దీనికోసం కేంద్రాన్ని 300కోట్లు కోరినట్టు చెప్పారు. ప్రజలు ఇళ్లకే పరిమితం కావాలన్నారు.

PRAJA SAKTHI

29 MAR 2020

# 1 నుంచి ఇంటింటికీ సరుకుల సరఫరా



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మల్లాడి

ప్రజాశక్తి - యానం

ఏప్రియల్ 1వ తేదీ నుంచి ఇంటింటికీ సరుకుల పంపిణీ చేస్తున్నట్లు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణా రావు అన్నారు. కరోనా వైరస్ విజృంభిస్తున్న నేపథ్యంలో ఇంటి నుంచి ఎవరూ బయటికి రాకుండా చర్యలు చేపడుతున్నట్లు శనివారం విలేకర్ల సమావేశంలో తెలిపారు. దీనిలో భగంగా ఇంటింటికీ నిత్యావసరాల పంపిణీ చేపట్టారు. ఏప్రియల్ 1 నుంచి ఫోన్ ద్వారా ఆర్డర్ చేస్తే ఇంటికే సరుకులు కో ఆపరేటివ్ సిబ్బంది ద్వారా పంపిణీ చేస్తారన్నారు. రేపట్నుంచి పాలు, మెడికల్ తప్ప మిగిలిన అన్ని షాపులు మూసివేస్తారన్నారు.

... యానాంలో ఓల్డ్ ఏజ్ హోమ్ , స్వచ్ఛంద సేవాసంస్థ ద్వారా మాస్క్ లు, డెటాల్ సబ్బులను వ్యవస్థాపక అధ్యక్షుడు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పంపిణీని ప్రారంభించారు.

ENADU

29 MAR 2020

యానాం: యానాం నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి మాస్కులు, సబ్బులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు శనివారం ప్రారంభించారు.